batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

21 ఆగస్టు 2026
శుక్రవారం

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

## రాజంపేట ఎస్సై ఆంజనేయులు

ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీస్ అధికారి అడ్డదారి

30 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టివేత

02



## మూగ బోతున్న బాల్యం..!

### బడికి బదులు చెత్త ఏరుతున్న వైనం.

అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట.

చట్టాలు ఎన్ని తెచ్చిన ప్రయోజనం సున్నా.



02

పిట్లం. బతుకమ్మ.   బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వం ఎన్నో చట్టాలు ప్రవేశ పెట్టిన అవి రికార్డులకు తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు.అందుకు నిదర్శనమే పిట్లం మండల కేంద్రంలో ఉదయం 5 గంటలనుండి బడికి పోవాల్సిన పిల్లలు సంచులను చేత పట్టుకొని చెత్తను ఎరుకోవడానికి తండోప తండాలుగా ఎగబడుతున్నారు. ఇలాంటివారిని గుర్తించి పాఠశాలలో చేర్పించాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రభుత్వ చట్టాలను హావహేలన పరుస్తున్నారన్నది జగమెరిగిన సత్యం.బాల్య కార్మిక వవస్తను నిర్మూలించడానికి ప్రభుత్వం ఇటు రెవెన్యూ,పోలీసు,విద్యాధికారులకు ఎప్పటికప్పడికీ ఆదేశాలు ఇస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు.మండల కేంద్రంలో బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడానికి వారోత్సవాలు నిర్వహించినప్పటికీ బలాలు మాత్రం చేత సేకరణకు పోతుండటంతో అధికారులు ఎంత మేర వారోత్సవాలు నిర్వహించారో కొట్టవచ్చినట్లు కనబడుతుందని పలువురు విమర్శలు సైతం గురిపిస్తున్నారు.




## ఖరీఫ్ పంటకు

# నిజాంసాగర్ నీళ్లు

రైతుల విజ్ఞప్తి మేరకు సాగునీరు విడుదలకు..



02

బాన్సువాడ బతుకమ్మ : రైతుల విజ్ఞప్తి మేరకు ఖరీఫ్ పంటకు అవసరమైన సాగునీటిని నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి అధికారులతో నీటి నిల్వ పరిస్థితిపై సమీక్షించారు.ప్రాజెక్టులోని ప్రస్తుత నీటి నిల్వ వివరాలను డీఈ ప్రవీణ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1,400.84 అడుగుల నీటిమట్టంతో 12.284 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఇప్పటికే వరి నాట్లు వేసుకున్న రైతులకు ఇబ్బందులు కలగకుండా ఖరీఫ్ పంట సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పోచారం వెల్లడించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగునీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగావినియోగించుకుంటూ పంటలను కాపాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

# పూర్తి అజెండాను వెల్లడించాలి

బ్లావంటిక్ స్కూల్‌కు సీఎం ఎందుకు వెళ్తున్నారు?

ఎంపీ అర్వింద్ ధర్మపురి

హైదరాబాద్, బతుకమ్మ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆక్స్‌ఫర్డ్‌లోని బ్లావంటిక్ స్కూల్ అఫ్ గవర్నమెంట్  సందర్శనపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని, సీఎం అక్కడ ఎవరిని కలుస్తారు, ఏ అంశాలపై చర్చిస్తారు, పర్యటన అసలు ఉద్దేశం ఏమిటో స్పష్టం చేయాలని కోరారు. బ్లావంటిక్ స్కూల్ కు సంబంధించిన కొన్ని వేదికల్లో భారత ప్రభుత్వం, ప్రధాని మోదీపై వ్యతిరేక కథనాలు ప్రచారం అవుతున్నాయని అర్వింద్ ఆరోపించారు.



02

## జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలకు ఎంపికైన శ్రీహిత

విద్యార్థినిని  సన్మానించిన  పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :  జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన నిజామాబాద్ విద్యార్థిని శ్రీహిత ను  పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాలువా పూలమాలల తో ఘనంగా సన్మానించి అభినందించారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం, రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని పి. శ్రీహిత, 2026 ఆగస్టులో జరగనున్న ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యారు.ఆమె పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ (యూ కోడ్: 19149054) ఆధ్వర్యంలో 'మిషన్ శక్తిశాట్'  భారత రాయబారి అయిన వింగ్ కమాండర్ జయ తారే (రిటైర్డ్) పర్యవేక్షణలో 'శక్తిశాట్'  కార్యక్రమంలో పాల్గొన్నారు.



02

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన

# పూర్తి అజెండాను వెల్లడించాలి

సిఏఏ, ఆర్టికల్ 370 వంటి అంశాలపై కూడా అక్కడి వేదికల్లో జరిగిన ప్రచారాన్ని ప్రస్తావిస్తూ, ఇలాంటి సంస్థను సీఎం సందర్శించడం వెనుక ఉన్న అజెండాను ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.అలాగే ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ , జార్జ్ సోరోస్ తో సంబంధాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అర్వింద్ ప్రశ్నించారు. విదేశీ పర్యటనలో భాగంగా కేంబ్రిడ్జ్, లండన్ బిజినెస్ స్కూల్, హార్వర్డ్, ఎంఐటీ, నార్త్‌స్టన్ , వర్జిని టెక్ తదితర సంస్థలతో జరిగే సమావేశాల ఉద్దేశాలు, రాష్ట్రానికి కలిగే ప్రయోజనాల ను ప్రజలకు తెలియజేయాలని కోరారు."ఇది కేవలం రాష్ట్ర అంశం కాదు అని జాతీయ భద్రత, జాతీయ సమగ్రత, దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన విషయం" అని అర్వింద్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ పర్యటనపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులపై పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల విచారణను సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వేగవంతం చేయాలని, ఐఏఎస్ , ఐపీ ఎస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని అర్వింద్ సూచించారు. తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణపై రాజకీయ పార్టీలు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, డూప్లికేట్, మరణించిన, చిరునామా మారిన ఓటర్ల పేర్ల తొలగింపు సహజ ప్రక్రియ అని ఆయన అన్నారు. 2029లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనపై మీడియా కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని ఆయన కోరారు.

# మూగ బోతున్న బాల్యం




ఎప్పటికైనా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే ఇటువంటిచర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఖరీఫ్ పంటకు నిజాంసాగర్ నీళ్లు

సాగుకు అవసరమైన నీటిని విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్న భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గ రైతుల పక్షాన పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా బాన్సువాడ నియోజకవర్గంలోని నాన్-కమాండింగ్ ఏరియాలకు సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న సిద్దాపూర్ రిజర్వాయర్ రివైజ్డ్ శాంక్షన్‌కు అంగీకారం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ, నిజాంసాగర్ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన రాజంపేట ఎస్సై ఆంజనేయులు

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కేంద్రంలోని చెందిన ఓ వ్యక్తి కేసు విషయంలో స్టేషన్ బెయిల్ నిమిత్తం రాజంపేట ఎస్సై ఆంజనేయులును ఆశ్రయించాడు ఎస్సై పని చేసి పెడతానంటూ రూ లక్ష డిమాండ్ చేశాడు. చివరికి. రూ50 వేలకు ఒప్పందం కుదురుచుకున్నాడు. బాధితుడు గతంలో 20 వేలు ముట్టజెప్పాడు. మిగతా రూ 30 వేలు ఇచ్చే క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. పథకం ప్రకారం కామారెడ్డి లోని ఎన్జీవోస్ నివాసంలో బాధితుడు నుంచి రాజంపేట ఎస్సై ఆంజనేయులు రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## జాతీయ స్థాయి అంతరిక్ష కార్యశాలకు ఎంపికైన శ్రీహిత

### విద్యార్థినిని సన్మానించిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీహిత దేశం నుండి ఎంపికైన 20 బాలికలలో ఒకరు.మిషన్ శక్తిశాట్ రియల్- టైమ్ శాటిలైట్ ప్రాజెక్టుల ద్వారా 108 దేశాల నుండి 12,000 మంది బాలికలకు సాధికారత కల్పించడం గొప్ప విషయం అని అన్నారు. అంతరిక్ష పరిశోధన పట్ల ఉత్సుకత, ధైర్యంతో కూడుకున్న ఒక సాహసోపేతమైన ప్రపంచ యాత్ర అని అభివర్ణించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గంగా సావిత్రి, ఏటీఎల్ ఇంచార్జీ శ్రీనివాస్ ఖత్రి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్ల సీజ్





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డు గల పి టి ఎస్ స్కానింగ్ సెంటర్, అహమ్మద్ పుర కాలనీలోని క్లినిక్ లు నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్లను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ తనిఖీ చేసి షోకాజ్ నోటీసులు అందించారు. పి టి ఎస్ స్కానింగ్ సెంటర్ నందు ఓపి రిజిస్టరు, ఫామ్ ఎఫ్ అసంపూర్తిగా ఉండడం, ఆసుపత్రి పరిసరాలు అ పరిశుభ్రంగా ఉండడం, రిఫరల్ ఫామ్స్ ద్వారా నాన్ మెడికల్ వ్యక్తుల చేత రిఫర్ చేయడం , క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు అతిక్రమించినందున షో కాజ్ నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు అహ్మద్ పుర కాలనీ లోని ఇంకొక ఆసుపత్రి క్లినిక్లో యునాని వైద్యుడు చికిత్స అందించాల్సింది, యునాని పేరు పెట్టి అలోపతి వైద్యం అందిస్తుండడం, ఆసుపత్రిలో అలోపతి మెడిసిన్స్ లభించడం అదేవిధంగా పిల్లల వైద్య నిపుణులు, శ్రీ వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నట్లు బోర్డును ప్రదర్శించడంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధం ఉండడం పై షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. శుక్రవారం బోధన్ రోడ్డులోని హయత్ హాస్పిటల్ యాబై పడకల ఆసుపత్రి తనిఖీ చేసి ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ స్థలం, ర్యాంపు లేకపోవడం, త్రీ కలర్ కోడెడ్ బిన్స్ ద్వారా చెత్తను, వేస్టేజ్ ను సేకరించకపోవడం, డాక్టర్ కావ్య ప్రత్యక్షంగా లేకపోవడమే కాక డిజిటల్ సంతకాన్ని ఉపయోగించడం, ఓపి రిజిస్టర్ ను అర్హతలేని వ్యక్తుల చేత రాయించడం, 2025 నుండి ఈరోజు వరకు నిబంధనలకు విరుద్ధంగా మొత్తం 51 ఆపరేషన్లను చేయడం, రికార్డులను, రిపోర్టులను అసంపూర్తిగా కలిగి ఉండడం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టి సర్టిఫికెట్ లేకుండానే పిల్లల వైద్య నిపుణుల సేవలను అందించడం, నెలవారి రిపోర్టులను నివేదికలను ఫామ్ ఎఫ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయకపోవడం, పి సి పి ఎన్ డి టి కి సంబంధించిన డేటాను గత ఐదు సంవత్సరాల నుండి వారి దగ్గర లేకపోవడం, అసంపూర్తి స్కానింగ్ రిఫరల్ షీట్స్ , గడువుతీరిన ఔషధాలు ఆపరేషన్ థియేటర్లో లభించడం తో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిని నిర్వహిస్తున్నందున వారికి కూడా షోకాజ్ నోటీసు అందించామన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్యాధికారి తో పాటు ఏవో సుమంత్ కుమార్ , డాక్టర్ సుప్రియ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కీర్తన, డి హెచ్ ఈ,వేణుగోపాల్ నాగరాజు పాల్గొన్నారు.



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సహం




ఇందల్వాయి, బతుకమ్మ : 2025 - 26లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఎల్లారెడ్డి పల్లీ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ సుజాత శేఖర్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని అందించారు,పదవ తరగతిలో స్కూల్ టాపర్‌గా రణధీర్, సాత్విక రెండవ ర్యాంకు సాధించగా, మూడవ స్థానంలో విష్ణుప్రియ అనే విద్యార్థిని నిలిచారు, దీంతో విద్యార్థులకు ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ మటముల సుజాత శేఖర్, గుర్తిశ్వర ట్రస్టు ఉమ్మడి జిల్లా బాధ్యులు తిరుపతి రెడ్డి తో కలిసి ఆర్థిక సహకారంతో ఈ ముగ్గురి విద్యార్థులకు పదివేల రూపాయల స్కాలర్షిప్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గోర్తీశ్వర ట్రస్ట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువు నేర్చుకుని తల్లి దండ్రులకు మరియు చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాల ని ఆకాంక్షించారు, అట్లాగే క్రీడల్లో కూడా సాంస్కృతిక రంగంలో కూడా రాణించాలని సూచనలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ట్రస్టు సభ్యులు మైలారం రాజు. స్థానిక ఉపసర్పంచ్ సౌజన్య అశోక్, వార్డు సభ్యులు శ్రీకాంత్, రాజేశ్వర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ




ఇందల్వాయి ఆగస్టు 20 బతుకమ్మ :ఇందల్వాయి ని చంద్రాయన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రెండో విడుదల భాగంగా మంజూరైన నూతన గృహాల నిర్మాణాల కోసం బుధవారం స్థానిక సర్పంచ్ ఆరేటి రఘు ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి భూమి పూజ చేయడం జరిగింది, ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఆరేటి రఘు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరు తక్షణమే గృహ నిర్మాణం కోసం పనులు ప్రారంభించాలని ఆదేశించారు, ప్రతి గ్రామానికి ఇంద్రమైన్లు రెండవ విడతలో మంజూరు కావడం హర్షించ దగ్గ పరిణామాని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధి పొందాలని ఆయన సూచించారు, కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంజీవ్ గౌడ్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లయ్య, ఇందిరమ్మ కం సభ్యులు కుమ్మరి గంగాధర్, కుప్పిరాల బాలయ్య, సంఘం మురళి, వార్డు సభ్యులు సతీష్, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అరుణ, శేఖర్, రాజన్న, కరోబార్ పిల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనకు బలోపేతం

కామారెడ్డి, బతుకమ్మ :కామా రెడ్డినియోజకవర్గం దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది దేవేందర్ గౌడ్ తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈరోజు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో పార్టీ అధినేత్రి కవితమ్మ సమక్షంలో, కామారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి రవీందర్ గుప్త ఆధ్వర్యంలో దేవేందర్ గౌడ్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కవితమ్మ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జి వేణు మాధవ్, రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ కలెక్టరేట్ ఎదుట ధర్నా

## కనీస వేతనం నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్







నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : టీయుసిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని కార్మికులు వారి కుటుంబాలు కేవలం పేదరికంలో జీవించేలా ఉండే స్థాయిలో దానిని నిర్ణయిం చకూడ దని టియుసిఐ డిమాండ్ చేస్తుందన్నారు. 1957 లో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్దేశించిన నిబంధనలు, 1992లో సుప్రీంకోర్టు గుర్తించిన సూత్రాల ఆధారంగా అవసరాల ఆధారిత కనీస వేతనం 39373/- గా నిర్ణయించాలని టియుసిఐ ప్రతిపాదిస్తున్న దన్నారు. దీనిని చట్టబద్ధ కనీస వేతనంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచే స్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాల కోత విధిస్తూ మున్సిపల్ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలన్నారు. సబ్బు, నూనెలు, పాదరక్షలు, యూనిఫాంలు, రెయిన్ కోట్లు అందివ్వాలన్నారు. చనిపోయిన లేదా రిటైర్ ఐన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. టియుసిఐ ప్రతిపాదించిన గౌరవప్రద కనీస వేతనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్యమాల తో నిలదీయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షు లు డి.రాజే శ్వర్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ కోశాధికారి సాయరెడ్డి, జిల్లా నాయకులు కిరణ్, లింగం, రాజేశ్వర్, నాయకులు గోవర్ధన్, శివకుమార్, శాంతికుమార్, విజయ్, శైలజ, లక్ష్మి, యాదమ్మ, శంకరయ్య, తిరుపతి, గంగాధర్, రమేష్, రాజు, వినోద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నందిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



నందిపేట్, బతుకమ్మ : ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీజయంతిని పురస్కరించుకొని నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూడ వెంకటేష్ ఆధ్వర్యంలో నందిపేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దూడ వెంకటేష్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. యువతకు సాంకేతిక రంగం దేశ ప్రగతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగళారపు తుక్కన్న, శేఖర్, ద్యావతి లింగం, తమ్మల దేవేందర్, నర్సయ్య, అక్బర్, అజర్, విజయ్, రాజు, నసీర్, పవన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బందికి ఫైరింగ్ పై ప్రాక్టీస్





నిజామాబాద్ క్రైం, బతుకమ్మ : ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీస్ ఫైరింగ్ కేంద్రంలో జిల్లా పోలీసు సిబ్బందికి గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సమక్షంలో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధుల్లో భాగంగా వినియోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా , ఆయుధాలను సురక్షితంగా సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ అందించారు. సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన , ఖచ్చితత్వం , ఏకాగ్రత , ఆయుధాల వినియోగ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. అత్యవసర పరిస్థితులు , నేరస్తులపై చర్యలు , శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉంటుందని , అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగించే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, క్రమశిక్షణతో వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ ఫైరింగ్ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచు కుని , విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేలా సిద్ధంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , టాస్క్ ఫోర్స్ , సిటిసి , ట్రాఫిక్ , ఏ.ఆర్ , హోంగార్డ్స్ , ఐ.టి ఏసిపిలు , సిఐలు , ఎస్హెచ్ఓలు , పి.ఎస్.ఓ లు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో మొక్కలు నాటిన అధ్యక్షులు మహేష్ గౌడ్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ వనమహోత్సవంలో భాగంగా మల్లారం గండి వద్ద నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకర మైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి , డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను, యువత, సాంకేతిక రంగం, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఆయన దూరదృష్టిని టీ పీసీసీ చీఫ్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి ,డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# డిచ్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెంటనే సొంత భవనం నిర్మించాలి

## పిడిఎస్ యు డిమాండ్




డిచ్ పల్లి, బతుకమ్మ : డిచ్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సొంత భవనాన్ని నిర్మించాలని,కళాశాలకు కనీస మౌలిక వసతులు కల్పించాల ని డిమాండ్ చేస్తూ పిడి ఎస్ యు ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా నాయకులు ఎం.మున్నా మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నార న్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గదుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. చుట్టూ ఉన్న గోడలు కూలిపోయే స్థితిలో ఉండటంతో పాటు, జాలీలు దెబ్బతిన్నాయి. తరగతి గదుల పైకప్పులకు ఉన్న రేకులు పాడై, రంధ్రాలు ఏర్పడటంతో విద్యార్థులు భయాందోళనల మధ్య తరగతులకు హాజరవుతున్న పరిస్థితి నెలకొందన్నారు. కళాశాల లో విద్యార్థులకు సరిపడా మూత్రశాలలు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, లైబ్రరీ, ప్రయోగశాలలు (ల్యాబ్ ఫెసిలిటీస్) వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవన్నారు ఉన్నత విద్యను అందించాల్సిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇలాంటి దుస్థితి కొనసాగడం విద్యార్థుల భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం చూపుతుంద న్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, డిచ్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అన్ని మౌలిక వసతులతో కూడిన సొంత భవనాన్ని వెంటనే మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కళాశాలలో ఆధునిక తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్‌లు, తాగునీరు, మూత్రశాల లు, విద్యార్థులకు అవసరమైన ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు డిచ్పల్లి మండల నాయకులు అరవింద్, హేమాంజలి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## సెలవు దినాలలో బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి ...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలం అంబం(ఆర్) గ్రామానికి సెలవు దినాలలో, విద్యార్థులకు అందుబాటులో సాయంత్రం ఐదు గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని బోధన్ డిపో మేనేజర్ ను గురువారం గ్రామ సర్పంచ్ కుర్లెపు గంగాధర్, గ్రామ పెద్దలు కలిసి విన్నవించారు. అనంతరం డిపో మేనేజర్ కు శాలువాతో సత్కరించారు. డిపో మేనేజర్ ను కలిసిన వారిలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బడే రాము, ఆసం రాములు, కేదారి శ్రీనివాస్, మంత్రి సురేష్, జె. నాగనాథ్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో జంతు వ్యర్థాలు...

### రోడ్డుపక్కన పడేస్తున్న జంతువుల అవశేషాలు.

### దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు.

### అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.



బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో మటన్ మార్కెట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో జంతు వ్యర్థాలను పడేస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఓ ప్రాంతంలో జంతువుల వ్యర్థాలు, చర్మం వంటి అవశేషాలను రోడ్డుపక్కన, పచ్చికలో పడేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా ఈగలు, దోమలు, ఇతర క్రిమికీటకాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రాంతాల్లో ఇలాంటి వ్యర్థాలను పడేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పాలిటెక్నిక్ కాలేజీలను యూనివర్సిటీలో విలీనం చేయడం విడ్డూరం...

### తక్షణమే జీవో 97 రద్దు చేయాలి...

### బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కొత్తపలి రవి కిరణ్ డిమాండ్ ..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : తెలంగాణలో 70 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం విడ్డూరమని రుద్రూర్ మండల బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవికిరణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కొత్తపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేస్తే ఉన్నత చదువులు దూరమవుతాయని అన్నారు. ఉద్యోగాలు దక్కవని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. ఎవరిని అడిగి పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేశారని, ఎవరినీ సంప్రదించకుండా విలీనం చేయడం విడ్డూరమని ఆయన మండిపడ్డారు. పాలిటెక్నిక్ కళాశాలలను విలీనం చేస్తే డిప్లొమా విద్యార్థులకు ఉద్యోగాలే దక్కవని, సాంకేతిక విద్యామండలి స్వతంత్రత దెబ్బతింటుందని, డిప్లొమా కోర్సులను సర్కార్ నిర్వీర్యం చేస్తున్నదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈసెట్ ద్వారా ల్యాట్రల్ ఎంట్రీకి అవకాశమే ఉండదని, ఉన్నత చదువులు కోల్పోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే జీవో 97 రద్దు చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సాంకేతిక విద్యామండలి స్వతంత్రత దెబ్బ తింటుందని, డిమాండ్ ఉన్న డిప్లొమా కోర్సులను సర్కారు ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తున్నదని మండిపడ్డారు. డిప్లొమా చేసే విద్యార్థులు ఎక్కువ శాతం మధ్యతరగతి వాళ్ళే ఉంటారని ఇప్పుడు దీన్ని శక్తి స్కీంలోకి తెస్తే అలాంటి విద్యార్థులు ఏమైపోవాలంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత మూడు రోజులుగా పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో నంబర్ 97 ను రద్దు చేయాలని రోడ్లపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. జీవో నెం.97 ద్వారా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తు కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం సరికాదన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థి గొంతు పట్టుకుని సీఐ రఘుపతిరెడ్డి దాడి చేశారని, సీఐపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్మశాన వాటిక భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి



బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామానికి చెందిన దళిత స్మశాన వాటికకు సంబంధించిన భూమిని ఆక్రమణకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన దళితులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని సర్వే నంబర్ 612లో ఉన్న స్మశాన వాటిక భూమిని ఒకే కుటుంబానికి చెందిన తోట పెంటన్న, తోట గణేష్‌లు ఆక్రమించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్మశాన వాటిక భూమి విషయంలో ప్రశ్నించేందుకు వెళ్లిన దళితులను బెదిరిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో స్మశాన వాటిక భూమిని పరిరక్షించేందుకు ప్రయత్నించిన దళిత గోసంగిలపై కూడా కేసులు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. దళిత గోసంగి స్మశాన వాటిక భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో అధికారులు వెంటనే జోక్యం చేసుకుని భూమిని పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని కోరారు. స్మశాన వాటిక భూమి విషయంలో సమగ్ర విచారణ జరిపి, భూమిని పరిరక్షించడంతో పాటు ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. ఈ సమస్యపై తక్షణమే రెవెన్యూ అధికారులతో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించి, దళితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి గంధం రాజేష్, బేడ బుడగ జంగం జన సంఘం జిల్లా అధ్యక్షులు డొక్క రంజిత్, ఉపాధ్యక్షులు సదుల రాజేశ్వర్, మాజీ సర్పంచులు కర్రే లింగస్వామి, కర్రే గంగయ్య గోసంగి కులస్తులు నడిపి సాయిలు, కర్రే రాజన్న, రాసుల గంగాధర్, గంగయ్య లతో పాటు 50మంది దళిత గోసంగి కులస్తులు పాల్గొన్నారు..

# టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులకు టిబి ముక్తభారత్ అభియాన్ పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ భవిష్ మిశ్రా,అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పోషకాహార పారితోషము (డిబిటి) ను జనవరి నుండి జూన్ వరకు మంజూరైన నిధులను 100% పూర్తి చేయాలన్నారు, జిల్లాలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే పూర్తి చేసినందున మిగతాది త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా 126 క్షయ వ్యాధిగ్రస్తులకు ఆధార్ లింకు బ్యాంక్ అకౌంట్ లేనందు వల్ల డిబిటి తిరస్కరించడం జరిగింది కావున వారిని కూడా ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ లను చేయించి డిబిటి నీ ఇవ్వాలన్నారు. అన్ని మండలాలలో ఉన్న ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలతో స్వచ్ఛంద సేవా సంస్థలను మోటివేట్ చేస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు ఇచ్చే లాగా చూడాలన్నారు. క్షయ వ్యాధిపై వివరణత్మకమైన సమాచారం కంటే క్షేత్రస్థాయిలో సాధించిన లక్ష్యం, ఎదురైన అవరోధాలను దృష్టిలో ఉంచుకొని మిగతా లక్ష్యాన్ని సాధించాల న్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 975 క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి మండలంలో ఉన్న స్పెషలాఫీసర్, ఐదుగురు ఎన్సిసి వాలంటీర్లు ఐదుగురు మేరా యువభారత్ వాలంటీర్లతో కలిపిఆ మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల పై దృష్టి సారించాల న్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఒక క్షయ వ్యాధిగ్రస్తుడికి పోషకాహార కిట్టును ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. టీబీ ఎంబీఏ 1.0 2025లో జనవరి నుండి జూన్ వరకు 97% చికిత్స పూర్తయిందని అన్నారు. నిక్షయ్ పోర్టల్ ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, నిక్షయ్ మిత్ర లో సైకో సోషల్ మిత్ర, న్యూట్రిషన్ సపోర్ట్ మిత్ర, డయాగ్నోసిస్ సపోర్ట్ మిత్ర గా నమోదుచేయాలన్నారు. ఆ తర్వాత క్షయ వ్యాధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని పిపిటి ద్వారా డిటిసి ఓ డాక్టర్ దేవీ నాగేశ్వరి చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాయన్న, జడ్పీ సీఈవో సాయా గౌడ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారి నిజామాబాద్ డివిజన్ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నవ్య, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## 22 ఏ పై బిఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుంది

### హరీష్ రావు లేఖ పై స్పందించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్, బతుకమ్మ : 22 ఏ పై బిఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హరీష్ రావు లేఖ పై స్పందించారు. కింది స్థాయిలో జరిగిన తప్పిదం మా దృష్టికి వస్తే లోపాలను సరిదిద్దాలని అధికారులను సీఎం ఆదేశించారు.తప్పిదం జరిగిందని సాక్ష్యతు మంత్రి ప్రకటించి సరిదిద్దరు. 22 ఏ వల్ల భూదందా, భూముల అన్యాక్రాంతానికి అవకాశం ఉండదన్నారు. మా ప్రభుత్వం లో సామాన్యులకు అన్యాయం జరిగితే గాంధీ భవన్ తలుపులు తట్టవచ్చున్నారు. పోచారం విషయం లో స్పందించిన మహేష్ కుమార్ గౌడ్ పోచారం ఇటీవల చేసిన వ్యాఖ్యల పై ఆయన తో మాట్లాడమని, ఆయన ఆవేదన ను అర్థం చేసుకున్నామన్నారు.నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు 70 శాతం పదవులు ఇస్తామన్నారు.బాన్సువాడ లో పాత కొత్త నేతల కలయిక తో ముందుకు వెళ్తామన్నారు.పోచారం కాంగ్రెస్ సిద్ధాంతాలకు , సంక్షేమానికి మద్దతుగా ఉన్నారని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.



## ఉప సర్పంచుల చెక్ పవర్ జోలికి వస్తే ఊరుకునేది లేదు

### ఉప సర్పంచుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఘాటు హెచ్చరిక

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్స్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఉప సర్పంచుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులను గెలిపించేందుకు వార్డు సభ్యులు, ఉప సర్పంచులు ఎంతో కష్టపడి పనిచేశారని, వారి కృషి వల్లే అనేక మంది సర్పంచులుగా గెలిచారని అన్నారు. గెలిచిన తర్వాత అదే ఉప సర్పంచుల చెక్ పవర్ తొలగించాలని మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉప సర్పంచుల చెక్ పవర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని, మరోసారి ఉప సర్పంచుల చెక్ పవర్‌పై మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లి ఉప సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులను కాపాడుతాం" అని బొట్ల కార్తీక్ ఘాటుగా హెచ్చరించారు.గ్రామ అభివృద్ధి కోసం మాట్లాడాల్సిన సర్పంచులు ఉప సర్పంచుల హక్కులను హరించాలని కోరడం సరైన పద్ధతి కాదన్నారు. నిజంగా గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఉప సర్పంచులు, వార్డు సభ్యులు చేస్తున్న హక్కుల పోరాటానికి సర్పంచులు కలిసి రావాలనీ సూచించారు. గత ప్రభుత్వం అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పించిందని, దాన్ని తొలగించాలని కోరడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని గ్రామ ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఉప సర్పంచుల హక్కులపై చేయి వేస్తే అది కేవలం ఉప సర్పంచులపై దాడి కాదని గ్రామ ప్రజల హక్కులపై దాడి అని ఇప్పటికైనా సర్పంచులు పద్ధతి మార్చుకోవాలన్నారు. లేదంటే ఉప సర్పంచుల ఫోరం తరఫున తగిన రీతిలో సమాధానం చెబుతాం" అని బొట్ల కార్తీక్ హెచ్చరించారు. గ్రామ ప్రజలు కూడా ఎవరు గ్రామ అభివృద్ధి కోసం నిలబడుతున్నారు, ఎవరు పదవుల కోసం హక్కులను అడ్డుకుంటున్నారు అనే విషయాన్ని ఆలోచించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమలో ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వికార్ పాషా , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ గౌడ్ , జనగాం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మహేష్ , కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి వివిధ మండలాల అధ్యక్షులు వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు

బతుకమ్మ



# ఉప సర్పంచుల చెక్ పవర్ జోలికి వస్తే ఊరుకునేది లేదు

## ఉప సర్పంచుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఘాటు హెచ్చరిక

నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్స్‌లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఉప సర్పంచుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులను గెలిపించేందుకు వార్డు సభ్యులు, ఉప సర్పంచులు ఎంతో కష్టపడి పనిచేశారని, వారి కృషి వల్లే అనేక మంది సర్పంచులుగా గెలిచారని అన్నారు. గెలిచిన తర్వాత అదే ఉప సర్పంచుల చెక్ పవర్ తొలగించాలని మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఉప సర్పంచుల చెక్ పవర్ జోలికి వస్తే ఊరుకునేది లేదని, మరోసారి ఉప సర్పంచుల చెక్ పవర్‌పై మాట్లాడితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లి ఉప సర్పంచులు, వార్డు సభ్యుల హక్కులను కాపాడుతాం" అని బొట్ల కార్తీక్ ఘాటుగా హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కోసం మాట్లాడాల్సిన సర్పంచులు ఉప సర్పంచుల హక్కులను హరించాలని కోరడం సరైన పద్ధతి కాదన్నారు. నిజంగా గ్రామాల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే ఉప సర్పంచులు, వార్డు సభ్యులు చేస్తున్న హక్కుల పోరాటానికి సర్పంచులు కలిసి రావాలని సూచించారు. గత ప్రభుత్వం అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలనే ఉద్దేశంతో ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పించిందని, దాన్ని తొలగించాలని కోరడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని గ్రామ ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఉప సర్పంచుల హక్కులపై చేయి వేస్తే అది కేవలం ఉప సర్పంచులపై దాడి కాదని గ్రామ ప్రజల హక్కులపై దాడి అని ఇప్పటికైనా సర్పంచులు పద్ధతి మార్చుకోవాలన్నారు. లేదంటే ఉప సర్పంచుల ఫోరం తరఫున తగిన రీతిలో సమాధానం చెబుతాం" అని బొట్ల కార్తీక్ హెచ్చరించారు. గ్రామ ప్రజలు కూడా ఎవరు గ్రామ అభివృద్ధి కోసం నిలబడుతున్నారు, ఎవరు పదవుల కోసం హక్కులను అడ్డుకుంటున్నారు అనే విషయాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వికార్ పాషా , రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి శ్రవణ్ గౌడ్ , జనగాం జిల్లా అధ్యక్షులు పండుగ హరీష్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మహేష్ , కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి వివిధ మండలాల అధ్యక్షులు వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు

# బాన్సువాడలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి.

**రాజీవ్ చౌక్‌లో విగ్రహానికి కాంగ్రెస్ నేతల నివాళులు.**
**ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ కృషి.**
**ఐటీ రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు.**






బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ పట్టణంలో మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో అతి పిన్న వయసులోనే ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ, ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ముఖ్యంగా దేశంలో ఐటీ రంగం అభివృద్ధికి ఆయన బాటలు వేశారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ అమలు చేసిన అనేక సంస్కరణల ఫలితంగానే దేశం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యుడు అలీ బిన్ అబ్దుల్లా, మాజీ సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఏజాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ నార్ల రవీందర్, ఆత్మ కమిటీ అధ్యక్షుడు మశాని రవీందర్‌రెడ్డి, అజీం, వహబ్‌షా, హాబీబ్ బాబా, దాసరి శ్రీను, మట్ట సాయిలు, కౌన్సిలర్లు ఖాలేఖ్, హాకీం, నందు, రమేష్, యూత్ అధ్యక్షుడు మన్సూర్, రఫీ, ఇలియాస్ అలీ, సాదక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖ కు షోకాజ్ నోటీసు

## పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




నిజామాబాద్, బతుకమ్మ : రాష్ట్ర మంత్రి కొండ సురేఖ కూతురు కొండా సుస్మిత ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలు బాధాకరమని, తీవ్రంగా ఖండిస్తున్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సుస్మిత వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ కు షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. కొండా సురేఖ మంత్రి పదవిలో ఉన్నారు కాబట్టి వివరణ కోరామన్నారు. వివరణ ఇచ్చాక తదుపరి చర్యకు తీసుకుంటామ న్నారు. చిన్నారెడ్డి సీనియర్ నాయకులు అని, పార్టీ లైన్ దాటితే క్రమ శిక్షణ చర్యలు తప్పవన్నారు. అభ్యర్థులను ఎవరు ప్రకటించిన చెల్లవని, పార్టీలో ఓ విధానం ఉంటుందన్నారు. ఎన్నికల కమిటీ, సి డబ్ల్యూసి నిర్ణయం ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.

# సూపర్ బ్రెయిన్ యోగతో సృజనాత్మకత

## అంతర్జాతీయ గుంజిళ్ల ప్రచారకులు అందె జీవన్ రావు




నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :ప్రతి నిత్యం సూపర్ బ్రెయిన్ యోగ(గుంజిళ్ళు )విధిగా చేయడం వల్ల మనలో సృజనాత్మకత పెంపొందుతుందని అంతర్జాతీయ గుంజిళ్ళ ప్రచారకులు అందె జీవన్ రావు అన్నారు. గురువారం మండలంలోని మల్లారం(పియం) జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్ అఫ్ నిజామాబాద్ నేత ఆధ్వర్యంలో సూపర్ బ్రెయిన్ యోగ అంశం పై ఆయన వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సూపర్ బ్రెయిన్ యోగను 14 రౌండ్లు చేయించి, సూపర్ బ్రెయిన్ యోగ పరిశోధన వివరాలను విద్యార్థులకు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపక శక్తి మెరుగుపడుతుందని పరిశోధనల ద్వారా తేలిందన్నారు. సూపర్ బ్రెయిన్ యోగా ప్రతినిత్యం చేయడం వలన విద్యార్థులలో సృజనాత్మకథతో పాటు జ్ఞాపక శక్తి, అభ్యసనం,జ్ఞానం, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, సమస్యా పరిష్కారం మొదలైనవి పెంపొంది, సమస్యలు, ఆందోళనల నుండి ఉపశమనం కలుగుతుందన్నారు . సూపర్ బ్రెయిన్ యోగా విద్యార్థులకు చాలా ఉపయుక్తమైందని, దీనిని ప్రతి రోజు ఆచరించడం ద్వారా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చునని ఆయన తెలిపారు . తదనంతరం స్కూల్ హెడ్ మాస్టర్ రాంమోహన్ మాట్లాడుతూ విద్యార్థులు సూపర్ బ్రెయిన్ యోగా ను ప్రతి రోజు ఆచరిస్తూ మేధో సంపత్తిని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు . జీవన్ రావు ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ నిజామాబాద్ రీజినల్ చైర్మన్ పులగం హన్మాండ్లు, జోన్ చైర్మన్ విష్ణువర్ధన్ , మండల విద్యా అధికారి సేవాలాల్, బోధన సిబ్బంది యాదగిరి, శ్రీనివాస్, శ్యామ్సన్ రాజు, రాజేందర్, శ్రీనివాస్ రావు, భూమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతావనిలో డిజిటల్ విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :భారత దేశ ప్రధాన మంత్రిగా రాజీవ్ గాంధీ ఉన్న కాలంలోనే టెలికామ్ రంగానికి ఆధునిక పునాదులు వేశారని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు అన్నారు. జిల్లాకోర్టు సముదాయంలోని బార్ సమావేశపు హాల్ లో రాజీవ్ గాంధీ 82 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి,సహచర న్యాయవాదులు ఆకుల రమేష్, యునస్ ఖాన్,భాస్కర్ రావు, మామిళ్ల సాయరెడ్డి, ప్రభుత్వ ప్లీడర్ అమిదాల సుదర్శన్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దయాకర్ గౌడ్ లతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మాట్లా డారు. శ్యామ్ పిట్రోడ ను టెలికామ్ వ్యవస్థలో కీలక భూమిక పోషింప జేసీ ఆధునిక పోకడలు సృష్టించి సాంకేతికతకు పరుగులు పెట్టించారని తెలిపారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కులు కల్పించిన సంస్కరణశీలి రాజీవ్ గాంధీ అని ఆయన కొనియాడారు. బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతి నిర్మాణంలో రాజీవ్ ఎనలేని కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దిలీప్,సురేష్, రోహన్, బైర గణేష్,ఇంతియాజ్,వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ భూమి పూజ

## రూ.40 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, సీసీ రోడ్డు,గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం, మల్లుపేట్ గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామంలో మొత్తం రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, రూ.10 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డు, అలాగే రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు మహిళా సమాఖ్య భవనం మరింత ఉపయోగకరంగా మారనుండగా, నూతన గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ పరిపాలనా సేవలు ప్రజలకు మరింత సౌకర్యవంతంగా. అందనున్నీ. అలాగే సీసీ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగనుంది. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మల్లుపేట్ గ్రామంలో రూ.40 లక్షల అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

